## కిడ్నీ రాకెట్ కేసులో

# ముగ్గురు అరెస్ట్

**మదనపల్లెక్రైం, జూలై 3 ప్రభాతవార్త**

మదనపల్లె కేంద్రంగా కొనసాగిన కిడ్నీ రాకెట్ కేసులో శుక్రవారం ముగ్గుర్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. సరళమ్మ, ఓటి అసిస్టెంట్ రాజేష్ నాయక్ లను గురువారం అరెస్టు చేయగా, శుక్రవారం డాక్టర్ శాశ్వతి, డాక్టర్ అవినాష్, బెంగళూరు చెందిన స్టాఫ్ నర్స్ మీనాక్షి లను అరెస్ట్ చేశారు. గతేడాది నవంబర్ 9న విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం, బొడ్డపాలెంకు చెందిన సాడి యమున (29) శరీరం నుంచి స్థానిక గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పటిల్లో కిడ్నీని తొలగించి మరొకరికి అమర్చారు. కిడ్నీ ఇచ్చిన యమున.. నవంబర్ 10న మృతి చెందింది. దీనిపై తల్లి సూరమ్మ ఫిర్యాదుపై కేసు నమోదుచేసి స్థానిక టూటౌన్ పోలీ సులు ఇప్పటికి 22మంది పై కేసు నమోదు చేశారు. ఇందులో ఇప్పటివరకు 18 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మిగిలిన వారిలో ఒకరు మృతి చెందారని, మరో ముగ్గురిని త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు.

ప్రభాత

# కడప-అన్నమయ్య




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శనివారం 04 జూలై 2026



కుప్పం పర్యటనలో ఉన్న సీఎంతో మంత్రి మండిపల్లి



# జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో

# సీమకు స్వర్ణ యుగం


**తొమ్మిది లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు.**

**గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం**

**ఓబులాపురం గనుల పేరు చెప్పి దోపిడీ : సీఎం చంద్రబాబు నాయుడు**

**జమ్మలమడుగు, జులై 3, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో శుక్రవారం సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1100 ఎకరాల్లో రూ.16350 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఉక్కు కర్మాగారం ఏర్పాటు అవుతోందన్నారు. మొదటి దశలో రూ.4వేల కోట్లు, రెండో దశలో రూ.11850 కోట్లు పెట్టుబడి పెడుతున్నారని ఉక్కు రాష్ట్రం ఏపీ, విశాఖతో పాటు రాయలసీమగా ఉక్కు ప్రాంతంగా తయారవుతోందన్నారు. స్టీల్ ప్లాంట్‌తో పాటు సోలార్ ఎనర్జీ క్యాప్టివ్ ప్లాంట్‌ను జేఎస్‌డబ్ల్యూ ఏర్పాటు చేస్తోంది. పూర్తిగా గ్రీన్ ఎనర్జీతో వ్యర్థాల నుంచి వచ్చిన ఇనుము సేకరించి ఉక్కు ఉత్పత్తి చేస్తారు. విశాఖ ఉక్కు సంక్షోభంలో ఉన్నప్పుడు కేంద్రంతో మాట్లాడి రూ.11440 కోట్ల ఆర్థిక సాయం తెచ్చి కాపాడామన్నారు. నక్కపల్లిలోనూ అర్సెలాల్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. జేఎస్‌డబ్ల్యూ కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీల్లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారు. రాయలసీమ ప్లాంట్ బళ్లారి కంటే అధిక సామర్థ్యంతో పని చేయాలని జేఎస్‌డబ్ల్యూను కోరుతున్నానన్నారు. కొందరు స్వార్థ పరులు గతంలో కేవలం సొంత ప్రయోజనాల కోసమే పని చేసి అక్రమాలు చేశారు. 20007లో 14వేల ఎకరాలను బ్రహ్మణి స్టీల్స్‌కు భూములు ఇచ్చి భ్రమలు కల్పించారు. ఎయిర్‌పోర్టు కడతామన్నారు ఇప్పటి వరకు ఏదీ జరగలేదన్నారు. ఓబులాపురం గనుల పేరు చెప్పి దోపిడీ చేశారని స్మగ్లింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేశారన్నారు. దేశానికి ఉపయోగపడాల్సిన సంపద విదేశాలకు తరలిపోయిందని తప్పు చేసిన వ్యక్తులు జైలుకు వెళ్లారన్నారు. రాయలసీమకు చెందిన సంపద ఈ ప్రాంతంలోనే ఉపయోగపడాలని ఇక్కడి ముడి ఇనుముతో ఇక్కడే ఉక్కు తయారవ్వాలన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే ప్లాంట్లతో స్థానికంగానే ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపడతామని 9 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్రానికి చెందిన యువత మరెక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రెండేళ్లలో జేఎస్‌డబ్ల్యూను ఒప్పించి అనుమతులు తెప్పించి స్టీల్ ప్లాంట్ పనులు ..మిగతా 2వ పేజీలో













# చిన్నారి ప్రాణం ఖరీదు 6.50 లక్షలు?

**వైద్యుల నిర్లక్ష్యంతో చిన్నారి ప్రాణం బలి**

**రిపోర్ట్స్ కూడా ఇవ్వని వైద్యులు**

**మృతదేహంతో ఆసుపత్రి ఎదుట అర్ధరాత్రి ధర్నా**

**రాత్రి విచారణకు హామీ ఇచ్చిన పోలీసులు**




**పులివెందుల, జూలై 3, ప్రభాతవార్త :**

ఎన్నో ఆశలతో కంటికి రెప్ప లాగా చూసుకుంటున్న తమ చిన్నారి కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరితే అపెండిక్స్ వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పి వైద్యులు అపెండిక్స్ ఆపరేషన్ చేయడం కోసం ఆపరేషన్ థియేటర్‌కి తీసుకెళ్లిన చిన్నారి వైద్యల నిర్లక్ష్యంతో నిండు నూరేళ్ల బ్రతకాల్సిన చిన్నారి చావు బతుకుల్లో బయటకి వచ్చిన సంఘటన పులివెందులలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పులివెందుల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన 11 ఏళ్ల చిన్నారి మృతి తీవ్ర విషాదానికి దారితీసింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ, మృతదేహంతో ఆసుపత్రి ఎదుట అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. ఈ ఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. పట్టణంలోని క్రిస్టియన్ లైన్‌కు చెందిన ప్రేమ్ కుమార్, తులసి దంపతుల కుమార్తె మోక్షిత (11) గురువారం మధ్యాహ్నం కడుపు నొప్పితో బాధపడుతుండటంతో మొదట మారుతి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అపెండిక్స్ శస్త్రచికిత్స అత్యవసరమని, తమ వద్ద సదుపాయాలు లేవని చెబుతూ రిమ్స్‌కు లేదా పులివెందులలోని పుల్లారెడ్డి ఆసుపత్రికి వెళ్లాలని సూచించినట్లు చిన్నారి తండ్రి తెలిపారు. అనంతరం వారు పుల్లారెడ్డి ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ చిన్నారిని పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ థియేటర్‌కు తరలించారని, కొద్దిసేపటికే మరో ఇద్దరు వైద్యులు అక్కడికి రావడంతో తమకు అనుమానం కలిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అనంతరం డాక్టర్ బయటకు వచ్చి చిన్నారి పల్స్ రేటు చాలా తక్కువగా ఉందని, వెంటనే కడపలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని సూచించినట్లు తెలిపారు. అయితే, రెఫర్ చేసే సమయంలో చికిత్సకు సంబంధించిన ఎలాంటి రిపోర్టులు, వైద్య వివరాలు ఇవ్వకుండా "మేము ఫోన్‌లో సమాచారం అందిస్తాం. మీరు వెంటనే వెళ్లండి" అని మాత్రమే చెప్పారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తీవ్ర ఆందోళన మధ్య చిన్నారిని కడపకు తరలించగా, అక్కడికి చేరుకున్న గంట తర్వాత చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని ఆరోపిస్తూ కుటుంబ ..మిగతా 2వ పేజీలో

# సరికొత్త ఓటర్ లిస్టును తయారు చేయుటకు సహకరించండి

## ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు ఆర్డీవో శ్రీనివాస్



**రాయచోటి, జులై 3, ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లా రాయచోటి లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు 128 రాయచోటి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ : సమావేశమునకు హాజరైన నియోజకవర్గ రాజకీయ పార్టీ నేతలతో సమగ్ర ఓటర్ జాబితాలో భాగంగా భారత ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం నియోజకవర్గం లోని బూతు స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ బూత్ నందు 1506 2026 నుండి24072026 వరకు ఇంటింటికి వెళ్లి ఓటరు ఎనుమె రేషన్ ఫార్మ్స్ పంపిణీ చేసి వాటిని తిరిగి డిజిటలైజేషన్ చేయుట కొరకు బిఎల్ఓ లకు త్వరితగతిన తెప్పించి కార్యక్రమమును సకాలంలో పూర్తి చేయుటకు బి ఎల్ వో లకు సహకరించవలనని రాజకీయ ప్రతినిధులకు తెలియజేయడమైనది. ఇంతవరకు ఎనుమరేషన్ ఫార్మ్స్ పంపిణీ మరియు డిజిటలైజేషన్ జరిగిన ప్రగతి గురించి రాజకీయ నాయకులకు క్రింద తెలిపిన విధంగా తెలియజేయడమైనది. 1) లక్కిరెడ్డిపల్లి మొత్తం ఎలక్టోర్స్ 26929 మంది ఎనుమెరేషన్ ఫారమ్స్ డిస్ట్రిబ్యూట్ 26806, డిజిటల్జెజేషన్ పూర్తి అయినవి14445,(2) రామాపురం మొత్తం ఎలక్టోర్స్26906 మంది.ఎనుమెరేషన్ ఫారమ్స్ డిస్ట్రిబ్యూటెడ్ 26906 డిజిటల్జెజేషన్ పూర్తి అయినవి9823,(3) రాయచోటి మొత్తం ఎలక్టోర్స్106985 మంది ఎనుమె రేషన్ ఫారమ్స్ డిస్ట్రిబ్యూట్ 106604,డిజిటల్జెజేషన్ పూర్తి అయినవి 39668,(4) గాలివీడు మొత్తం ఎలక్టోర్స్ 40758 మంది, ఎనుమె రేషన్ ఫారమ్స్ డిస్ట్రిబ్యూటెడ్ 40751, డిజిటలై జేషన్ అయినవి16030.(5) చిన్నమండెం మండలం మొత్తం ఎలక్టోర్స్ 27109 మంది ఎనుమె రేషన్ ఫారమ్స్ డిస్ట్రిబ్యూటెడ్ 27084,డిజిటలై జేషన్ అయినవి 12006, (6)సంబేపల్లి మండలం మొత్తం డిజిటలై జేషన్ అయినవి 29476 మంది.ఎనుమె రేషన్ ఫారమ్స్ డిస్ట్రిబ్యూటెడ్ 29340,డిజిటలై జేషన్ పూర్తి అయినవి 11020. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం ఎలక్టోర్స్ 258163 మంది మొత్తం ఎనుమె రేషన్ ఫారమ్స్ డిస్ట్రిబ్యూటెడ్ 257491, మొత్తం డిజిటలైజేషన్ పూర్తయినవి 102992. పూర్తి అయినాయని రాజకీయ నాయకులకు సమావేశంలో ఆయన తెలిపారు. సరికొత్త ఓటర్ లిస్ట్ తయారు చేయుటకు బిఎల్ఓ లకు తమ వంతు సహకరించాలని రాజకీయ పార్టీ నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంకు బలైన ప్రాణం

## రహదారిపై మృతుని బంధువులు ఆందోళన



**సంబెపల్లి జులై 3 ప్రభాతవార్త**

నిర్లక్ష్యనికి ఓ ప్రాణం బలైపోయింది. అతను విద్యుత్ లైన్మెన్ కింద పనిచేస్తున్న ఓ అసి స్టెంట్ కార్మికుడు పేరు మనోహర్ (44) శుక్రవారం సంబేపల్లి మండలం బుడ్డా రెడ్డి గారి ఇండ్ల సమీపంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనుల్లో భాగంగా రౌతు కుంట పాలెం గడ్డ లైన్‌ల పీడర్ ఎల్సీ తీసుకొని 11 కెవి లైన్ కనెక్షన్ పనులు చేస్తూ ఉండగా ఇందులో ఒక లైన్ ఎల్ సి రిటర్న్ చేయడంతో ప్రమాదం విద్యుత్ షాక్‌తో ఫోలుకు వేలాడి మృతి చెందిన సంఘటన సంబేపల్లి మండలంలో చోటుచేసుకుంది. రౌతు కుంట గ్రామం హరిజనవాడకు చెందిన మనోహర్ కుటుంబ సభ్యులువిషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్నారు వీరితో పాటుమృతుని కుటుంబ సభ్యులు దళిత పోరాట సంఘాల సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని జాతీయ రహదారిపై నిర్లక్ష్యం కి ప్రాణం బలైందంటూ వెంటనే న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు రోడ్డుపై బైఠాయించడంతో విద్యుత్ శాఖ డి.ఈ.లివింగ్ స్టన్,ఏడి విజయ్‌కుమార్ రెడ్డి ఏఈ రాజేష్అక్కడికి..మిగతా 2వ పేజీలో

## మున్సిపల్ కమిషనర్ ప్రమీలకు పదోన్నతి

### అభినందించిన మున్సిపల్ ఉద్యోగులు



**మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త**

మున్సిపల్ కమిషనర్ ప్రమీ లకు సెలక్షన్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్న తి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్ర వారం కమిషనర్‌కు పదోన్నతి ఉత్త ర్వులు అందాయి. రాష్ట్రంలో 16 మంది కమిషనర్లకు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. పదోన్నతి పొందిన కమి షనర్ ప్రమీలకు మదనపల్లె మున్సిపాలిటిలోనే కొనసాగిస్తూ ఉత్తర్వులు అంద జేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అం దజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కమిషనర్ ప్రమీల మాట్లా డుతూ ప్రభుత్వం తనకు పదోన్నతి ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. మున్సిపాలిటి అభివృద్ధికి శాయశక్తులా పనిచేస్తానన్నారు. అభినందన కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌ఓ పల్లవి, డిఈ శ్రావణి, ఏఈ రవీంద్ర నాయక్, ఆర్ఐలు శ్రీనివాసులు, తిరుమలరావు, ఈ-1 గిరిధర్, గోఫిలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన జగన్మోహన్ రాజు



**రాజంపేట, జూలై2, ప్రభాతవార్త:**

కడప జిల్లా,జమ్మలమడుగు పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడును రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కలిశారు. హెలిపాడ్ వద్దకు చేరుకొని సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు,తాజా రాజకీయ పరిణామాలు గురించి సీఎం జగన్ మోహన్ రాజుతో చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందించాలని ఆదేశించారు.

# గుప్తనిధుల ముఠాకు 14 రోజుల రిమాండు

..వార్త 2వ పేజీలో



## రక్షణ కల్పించాలంటూ పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట



మదనపల్లె క్రైం, జూలై 3 ప్రభాతవార్త.

ప్రేమవివాహం చేసుకున్న ఒక జంట పెద్దల నుంచి రక్షణ కల్పించాలంటూ శుక్రవారం మదనపల్లె తాలూకా పోలీసులను ఆశ్రయించారు. ప్రేమికుల కథనం మేరకు వివరాల్లో ఇలా ఉన్నాయి. మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ జగన్ కాలనీకి చెందిన శంకర్ కుమారుడు ఆనంద్ (26) చేనేత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన వెంకటేష్ కుమార్తె వైష్ణవి (20) బీటెక్ చదువుతోంది. గత ఏడాది కాలంగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ కు పెద్దలు అంగీకరించకపోవడంతో శనివారం మదనపల్లె సమీపంలోని ఒక దేవాలయం లో వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం కుటుంబ పెద్దలను నుంచి రక్షణ కల్పించాలంటే తాలూకా పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఇరువర్గాల పెద్దలకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది.

## ఎన్యుమరేషన్ గడువును ఆగస్టు 14 వరకు పొడిగించాలి



నందలూరు, జూలై 3, ప్రభాతవార్త :

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ–2026లో భాగంగా కొనసా గుతు న్న ఎన్యుమరేషన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును మరో నెల రోజుల పాటు, అంటే ఆగస్టు 14వ తేదీ వరకు పొడిగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి గుండు మల్లికార్జున రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలు అస్తవ్యస్తంగా ఉండటంతో ఓటర్లు తమ వివరాల మ్యాపింగ్, నమోదు ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై 14తో ఎన్యుమరేషన్ గడువు ముగియనున్న నేపథ్యంలో ఇప్పటి వరకు 4.16 కోట్ల ఓటర్లలో కేవలం 1.56 కోట్ల మంది మాత్రమే ఫారాలు సమర్పించారని, ఇంకా 2.60 కోట్ల మంది నమోదు చేసుకోవాల్సి ఉండటంతో మిగిలిన కొద్ది రోజుల గడువు ఏమాత్రం సరిపోదని అన్నారు.అందువల్ల ఓటర్ల హక్కులు దెబ్బతినకుండా ఉండేందుకు ఎన్యుమరేషన్ గడువును ఆగస్టు 14 వరకు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినికి సన్మానం



గాలివీడు. జూలై 3 ప్రభాతవార్త:

మండలం లోని నూలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాజుల శ్రీవాణి ట్రిపుల్ ఐటీ ప్రవేశాలలో ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, వారి సిబ్బంది శ్రీవాణి నీ అభినందించి దుశాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు ఈ అమ్మాయిని ఆదర్శంగా తీసుకొని రాబోయే సంవత్సరం మరింత మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ,సురభి, మనోహర్, రమేష్ నాయక్, నాగరాజు నాయక్,పయాజ్, వెంకట రమణ, అంకయ్య, చంద్రశేఖర్,అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంకు బలైన ప్రాణం

మొదటి పేజీ తరువాయి



చేరుకున్నారు. తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి,రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు రాయచోటి రూరల్ సీఐ ఆర్కె రోషన్, లక్కిరెడ్డిపల్లి సిఐ కృష్ణంరాజు నాయక్, సంబేపల్లి ఎస్సై రవికుమార్ రాయచోటి టౌన్ ఎస్ఐ విష్ణువర్ధన్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు సర్దిచెప్పారు. వారు వినిపించుకోలేదు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు జాతీయ రహదారిని స్తంభింప చేశారు ఎక్కడ వాహనాలు అక్కడే ఆగి పోయాయి దీంతో సుమారు నాలుగు గంటలసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ విషయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి దృష్టికి పోవడంతో ఆయన స్పందించి మృతుడి కుటుంబ సభ్యుల కు ఉద్యోగం కల్పిస్తామని ప్రభుత్వం నుంచి మృతుడికి రావాల్సిన పరిహారం అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు సద్దుమణి గారు దీంతో ట్రా ఫిక్ సమస్య క్లియర్ అయింది. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సీమకు స్వర్ణ యుగం




మొదటి పేజీ తరువాయి

ప్రారంభించామన్నారు. గండికోట నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ త్వరలోనే ఇస్తామని తాగునీరు, సాగునీరు అవసరాలు తీరుస్తామన్నారు. అవుకు టన్నెల్ పూర్తి చేసి పులివెందులలో చీనీ తోటలు కూడా బతికించామన ఎర్రబెల్లి చెరువుకు నీళ్ల ఇచ్చి రైతుల కష్టాలు తీర్చామన్నారు. సీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, రెన్యూవబుల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తాయన్నారు. తిరుపతి జిల్లాలో ఏర్పాటు చేసే స్పేస్ సిటీలో డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు జేఎస్డబ్ల్యూ ముందుకు వచ్చిందన్నారు. హార్టికల్చర్ కారణంగా ఇక్కడి లింగాల మండలంలో రాష్ట్రంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉందన్నారు. ఆగస్టు 15 నాటికి గ్లోబల్ హార్టకల్చర్ హబ్‌కు మదనపల్లిలో శంకుస్థాపన చేస్తామన్నారు. విధ్వంసమే గొడ్డలి పార్టీకి అజెండా, వారికి విశ్వసనీయతే లేదన్నారు. నిన్న మావిగన్ అన్నారు, నేడు విజయవాడ అంటున్నారు. మతిస్తిమితం లేని వ్యక్తులు రాజకీయం చేస్తున్నారన్నారు. నమ్మకంతో విశ్వాసంతో పాలన అందిస్తున్నాం కాబట్టే పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానంతో ఆటలు ఆడుకోవద్దని చెబుతున్నానన్నారు. గత పాలనలో మన రాజధాని ఏమిటో ఎక్కడుందో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. మూడు ముక్కల ఆటతో రాష్ట్రాన్ని, ప్రజల్ని తీవ్రంగా నష్టపరిచారని మండిపడ్డారు. ప్రజలంతా గర్వపడే విధంగా అమరావతిని అభివృద్ధి చేస్తామన్నారు. హింస, నేరాలతో రాజకీయాలు చేయకూడదన్నారు. ప్రజల కోసం బాధ్యతగా చేయాలని విజయవాడ యువకుడి అదృశ్యం ఘటనను కూడా రాజకీయం చేసేలా వైసీపీ వ్యవహరిస్తోందన్నారు. గంజాయి బ్యాచ్ విషయంలో కఠినంగా ఉండాలని ఆదేశించామన్నారు. మా హయాంలో శాంతిభద్రతలకే పెద్ద పీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ స్పెషల్ డ్రైవ్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

### వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

సర్ ప్రక్రియ వేగవంతం చేయడానికి అధికారులు వార్డుల వారీగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 28వ వార్డు ఇందిరానగర్‌లో సర్ ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, బూతుస్థాయి ప్రతినిధులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ఓటు నమోదు, పేరు చేర్పు, తొలగింపు, వివరాల సవరణ, మార్పులు, అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తుల విధానాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఫారాలను ఎలా నింపాలి, అవసరైమన పత్రాలు ఏంటి, వంటివాటిపై ప్రజలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. సర్ ప్రక్రియకు కేవలం 11రోజులు మాత్రమే గడువు ఉన్నందున అధికారులు ప్రతి వార్డులో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌ను ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల పోరం కార్యదర్శి వి.ఎస్.రెడ్డి, నాయకులు నవాజ్, రఫి, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, షాజహాన్, అబ్దుల్లా, షాధిక్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ మైనింగ్‌లో టిడిపి, వైసిపి దొందూదొందే

### కాంగ్రెస్ పార్టీ రెడ్డిసాహెబ్, సిపిఐ మురళీలు



మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త

మల్లయ్యకొండ మైనింగ్‌లో తెలుగు దేశంపార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలు రెండు దొందూ దొందుగానే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్, సిపిఐ కార్యదర్శి మురళీలు విమర్శించారు. శుక్రవారం తంబళ్ళపల్లె మల్లయ్యకొండ మైనింగ్ ప్రాంతాన్ని వారు సందర్శించారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్యకొండ అన్నమయ్యజిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రంగా ఉంటోందన్నారు. మల్లయ్యకొండలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడానికి వైకాపా హయాంలో టెండర్లు పలిస్తే పోరా టాలు చేసిన టిడిపి అధికారంలోకి రాగానే మళ్లీ టెండర్లు పిలవడం ప్రారం భించారన్నారు. ఈ దశలో ప్రజా వ్యతిరేఖత వ్యక్తం కావడంతో రాజకీయ లబ్ధికోసం ఇరుపార్టీలు పోటాపోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొం టున్నారన్నారు. మాట మీద నిలవని వైసిపి, టిడిపిలపై వారు తీవ్రంగా విమర్శించారు. మైనింగ్‌ను అడ్డుకొంటామని వైసిపి ఓవైపు, మరో వైపు టిడిపి నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టి ప్రజల, భక్తుల మనోభావాలకు సెంటి మెంట్లుకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నారన్నారు. ఇరుపార్టీలు మైనింగ్ కోసం తాపత్రయం చూపడం వెనుక దోచుకోవడమే అన్నారు. 7వేల హెక్టార్ల రిజర్వు ఫారెస్టులో పర్యావరణ వేత్తల అభ్యంతరాలు ఉన్నప్పటికి మైనింగ్‌కు పూనుకోవడం తగదని హితవు పలికారు. రెండు పార్టీలు మైనింగ్‌కు స్వస్తి పలకాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ముభాకర్ ఖాన్, శరత్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

### బహుజన యువసేన నాయకులు డిమాండ్



మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని బికెపల్లిలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూ ఆక్రమణలపై డిప్యూటి తహశీల్దార్ నారాయణ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పునిత్‌కుమార్ మాట్లాడుతూ బికేపల్లిలోని సర్వేనెంబర్ 553లో ఉన్న జగనన్న కాల నీకి ఆనుకొని ఉన్న సరేనెంబర్ 443లో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని తెలిపారు. నకిలీ పత్రాలతో అమాయక ప్రజలకు విక్రయిస్తూ సొమ్ముచేసుకొంటున్నారన్నారు. ఇందుకు సంబంధించిన జియోట్యాగ్‌లు, ఫోటోలను, ఆధారాలను అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి భూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు

## ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ భవనం ప్రారంభం



మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనం ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రీ, సెక్రటరీ జనరల్ లోవకుమార్‌ల ఆధ్వర్యంలో విజయవాడలో భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు గురురాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరామ్‌నాయుడు, మదనపల్లె ప్రధాన కార్యదర్శి డాక్టర్ మునిగోపాలక్రిష్ణ, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరయ్య, వాయల్పాడు అధ్యక్షులు శంకరాలు పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం నూతనంగా నిర్మించుకొన్న మీటింగ్ హాలునుంచి ఆత్మీయ సదస్సు కార్యక్రమం ఏర్పాటుచేశారు. మదనపల్లె నుండి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ మునిగోపాల క్రిష్ణను రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రీ ఘనంగా సత్కరించారు. రిటైర్డు ఎంప్లాయిస్ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఐకమత్యంతో సంఘీభావం తెలిపి సమస్యలపై పోరాటం చేయాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం పీలేరు ఎంఈఓ కార్యాలయం వద్ద ఏబీవీపీ భారీ ధర్నా



పీలేరు జూలై 3 ప్రభాతవార్త:

విద్యార్థుల హక్కుల సాధనకై, ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతుల కల్ప నకై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పీలేరు శాఖ ఆధ్వ ర్యంలో ఈరోజు స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ముందర భారీ నిరసన కార్యక్రమం మరియు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ పీలేరు నగర కార్యదర్శి సన్నా మనోజ్ మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేటు శక్తులకు దీటుగా ప్రభు త్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. పట్టణంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యా చట్టాలను తుంగలో తొక్కుతూ విద్యా రంగాన్ని పూర్తిగా వ్యాపారమయంగా మార్చేశాయని మండిపడ్డారు. అధిక ఫీజులతో పాటు పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫారాలు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని పిండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాపార ధోరణి అవలంబిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోని పక్షంలో, రాబోయే రోజుల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని సన్నా మనోజ్ తీవ్రంగా హెచ్చరించారు.

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు, జూలై 3, ప్రభాతవార్త :

రాయలసీమ ప్రజల దశాబ్దాల కళ నెరవేర్చేందుకు జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామానికి రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించేందుకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం సున్నపురాళ్ల పల్లె హెలిపాడ్ దగ్గర సీఎం చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛంతో ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయలసీమ ప్రజల దశాబ్దాల కలను నెరవేరుస్తూ జెఎస్డబ్ల్యు స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల పక్షం వహించాలి

### ఏపీ జేఏసీ అన్నమయ్య జిల్లా చైర్మన్ ఎం వేణుగోపాల్ రెడ్డి



రాయచోటి జులై 3 ప్రభాతవార్త

ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల పక్షం వహించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించిన బకాయిల చెల్లింపు. మహిళా ఉద్యోగుల చైల్డ్ కేర్ లీవుపై పయోపరిమితి తొలగింపు. ప్రభుత్వరంగ సంస్థలకు, గురుకుల సొసైటీలకు పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62కు పెంపు, మెమో 57 ప్రకారం 11,000 మందికి అమలు వంటి అంశాలలో సానుకూల నిర్ణయాలు తీసుకున్నప్పటికీ మంజూరు, సరెండరు లీవు బకాయిలు, ఉద్యోగుల సమస్యలు, మొదలగు ప్రధాన విషయాలలో జరుగుతున్న కాలయాపన అసంతృప్తికి గురిచేస్తున్నదన్నారు. మూడు సంవత్సరాల కాలం అయినప్పటికి 12వ పిఆర్సి కమీషన్ ను ఇంతవరకు నియమించలేదు. నియమించబడిన పిఆర్సి చైర్మన్ రాజీనామా చేయగా, కనీసం కొత్త చైర్మన్ ను నియమించకపోవడం బాధాకరం. ఇప్పటికీ 4 డిఏలు పెండింగ్లో ఉన్నాయి. డిఏ, సరెండరు లీవు, పిఆర్సి బకాయిలు చెల్లింపుపై దృష్టి సారించలేదు. కేంద్ర విద్యాహక్కు చట్టం 23(1) ఉపాధ్యాయులను కలవరపెడుతుంది. దాని సవరణకై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావలసిన అవసరం ఉన్నది. ఉద్యోగుల హెల్త్ స్కీమ్ ను 60 రోజుల్లో ఉపయుక్తంగా రూపొందిస్తామన్న ముఖ్యమంత్రి గారి హామీ నెరవేరలేదు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ పథకాలకు పరిగణించాల్సి ఉంది. కోవిడ్ కాలంలో మరణించిన 950 మంది జిల్లా పరిషత్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించవలసి ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్ధవంతంగా ఉద్యోగులు ప్రజల ముంగిటికి తీసుకువెళ్లేందుకు తీవ్రంగా శ్రమిస్తూనే మా కోర్కెల పరిష్కారానికి ప్రభుత్వానికి 2 సం.. లు సమయం ఇవ్వడం జరిగింది. ప్రతీ నెలా 1వ తేదీన వేతనాలు, కొన్ని బకాయిలు, కొన్ని అంశాలు తప్ప ప్రధానమైన వంటి సమస్యలు ఈ కాలంలో పరిష్కారం కాలేదు. ఇక ఉద్యోగుల ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవలసిన సమయం ఆసన్నమైందని తమ సమస్యలన్నింటినీ తీర్చే విధంగా తమ వంతు కృషి చేయాలని మంత్రిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు,శ్రీనివాసన్,హరిబాబు,రవీంద్రారెడ్డి,మహాదేవ,స్వర్ణలత,అంజనమ్మ ,నరసింహులు,రామ్మూర్తి,శ్రీనివాసులు ,శివ శంకర్, రమణరెడ్డి, రెడ్డయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# గుప్తనిధుల ముఠాకు 14 రోజుల రిమాండు

### జెసిబి, ట్రాక్టర్, ఆటోసీజ్

### గుర్రంకొండ వైసిపి ఎంపిపి సీతమ్మ భర్త సోమేపల్లి గోవిందు



గుర్రంకొండ, జులై 3, ప్రభాతవార్త

గుట్టు చప్పుడు కాకుండా గుప్తనిధులు వెలికితీయాలని బుధవారం అర్ధరాత్రి సమయంలో త్రవ్వకాలు చేపడుతున్న ముఠాను బుధవారం సిఐ రాఘవరెడ్డి పక్కా సమాచారంతో అక్కడికి వెళ్ళి దాడులు నిర్వహించి 9 మందిని అరెస్ట్ చేశారు. అయితే వారందరిని శుక్రవారం అరెస్ట్ చేసి వాల్మీకిపురం కోర్టుకు హాజరుపరిచారు. గుప్తనిధులు త్రవ్వకాలు చేపడుతున్న జెసిబి, ట్రాక్టర్, ఆటోను సీజ్ చేయడం జరిగింది. ఇదంతా సుమారు వారం రోజులుగా అక్కడ చదును చేసే పనిలో వున్నారు. అయితే అక్కడ పురాతన ఆనవాళ్ళు దొరకడంతో గుప్తనిధులు వున్నాయని అనంతపురం జిల్లా వాసులను పిలిపించి వారి మంత్ర తంత్రాలను వుపయోగించి వెలికి తీయడానికి భూ యజమాని యస్. గోవిందు పన్నాగం పన్ని తీయడానికి పనిచేస్తున్న సమయంలో పోలీసులకు దొరికిపోయారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం సిఐ, గుర్రంకొండ పోలీసు సిబ్బంది తదితరులు వున్నారు.

## సాంప్రదాయ పంటలకు స్వస్తి

### ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిద్దాం : శివ నారాయణ



చౌడేపల్లి జూలై 7 ప్రభాతవార్త

రైతులు సాంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి సాటించాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సంచాలకులు శివ నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని దిగువపల్లి పంచాయతీ ఆరా కాలనీలో ఎస్టీ రైతులతో సమావేశం నిర్వహించారు పంటల సాగుపై వారికి అవగాహన కల్పించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, అలాగే వడగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటువంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించడానికి రైతులు సాంప్రదాయ వరి సాగుకు స్వస్తి చెప్పి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. తక్కువ కాలంలోనే చేతికి వచ్చే, అలాగే బెట్ట (కరుడు) పరిస్థితులను సమర్థవంతంగా తట్టుకునే జొన్న, సజ్జ, రాగులు వంటి చిరుధాన్యాల పంటలను సాగు చేసుకోవడం ద్వారా నష్టాల నుంచి గట్టెక్కవచ్చని ఆయన సూచించారు. రైతులు ప్రీమాన్‌సూన్ డ్రై సోయింగ్ (తొలకరి ముందే పొడి నేలలో విత్తడం) పద్ధతిని పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు.బోరు బావుల వసతి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకుని డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) పరికరాలను అమర్చుకోవాలని, దీనివల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్, మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, ఆత్మ బి.టి.ఎం అమృత్ కుమార్, ఏఈఓ శివ శంకర్, వి.ఎ.ఎ.లు శ్రీదేవి, నవీన్ ఎస్.ఆర్.ఐ ఎన్జీఓ ప్రతినిధులు ఎస్. రామాచారి, పి.శ్రీనివాసులు, ఆర్. శరత్, జి. సుబ్బరాజు మరియు పెద్ద సంఖ్యలో యానాది (ఎస్టీ) రైతులు పాల్గొన్నారు.

## ప్రేమ వివాహం చేసుకున్న నవవధువు కిడ్నాప్



మదనపల్లె క్రైం, జూలై 3, ప్రభాతవార్త :

ప్రేమించి పెళ్లి చేసుకున్న ఒక నవవధువును ఆమె తల్లిదండ్రులు, బంధువులు కలిసి బలవంతంగా కిడ్నాప్ చేసిన ఉదంతం మదనపల్లి మండలంలో జరిగింది. అడ్డువచ్చిన మామ పై దాడి చేసి, వధువును బెంగళూరుకు తరలించడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ప్రవీణ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం దుబ్బిగానిపల్లె పంచాయతీ రెడ్డివారి పల్లెకు చెందిన ఎం. ప్రవీణ్ (23), అదే గ్రామానికి చెందిన టి.లిఖిత (19) గత ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో జూన్ 12వ తేదీన బి.కొత్తకోటలోని ఒక ఆలయంలో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. పెళ్లి అనంతరం రక్షణ కోరుతూ వారు పోలీసులను ఆశ్రయించారు. ఇద్దరూ మేజర్లు కావడంతో పోలీసులు ఇరుపక్షాల తల్లిదండ్రులను పిలిపించి, కౌన్సిలింగ్ ఇచ్చి పంపించివేశారు. అప్పటి నుంచి లిఖిత తన భర్త ప్రవీణ్ ఇంట్లోనే ఉంటోంది. గురువారం ప్రవీణ్ ఇంట్లో లిఖిత ఉన్న సమయంలో ఆమె తండ్రి కృష్ణమూర్తి, తల్లి రాధా, అన్న సాయికృష్ణ ఒక్కసారిగా ఇంటిపైకి వచ్చారు. వారికి సహకరిస్తూ గ్రామానికి చెందిన సరసమ్మ, మహేష్, కొండప్ప, శ్రీనివాసులు అనే వ్యక్తులు కూడా తన తండ్రి పై దాడికి పాల్పడి, ఇంట్లో ఉన్న లిఖితను వారు బలవంతంగా బెంగళూరుకు తీసుకెళ్లిపోయారని ప్రవీణ్ ఆరోపించాడు. తన భార్య లిఖితను అక్రమంగా కిడ్నాప్ చేయడమే కాకుండా, తన కుటుంబ సభ్యులపై దాడికి తెగబడ్డారంటూ బాధితుడు ప్రవీణ్ మదనపల్లి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్టీల్ ప్లాంటు ప్రమాద మృతులకు రూ.కోటి చెల్లించాలి

### కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాలు ధర్నా



మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం చెల్లించాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మదనపల్లె కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, రామాంజనేయులు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంటులో ప్రమాదం జరిగిన మరణించిన కార్మికులకు, గాయపడిన కార్మికులకు ప్రభుత్వం నుండి ఆర్థికసాయం అందించకుండా కాలయాపన చేస్తోందన్నారు. ప్రమాదంలో పదిమంది కార్మికులు ప్రాణాలను కోల్పోయారని, గాయపడిన కార్మికులకు ఆర్థికసాయం అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటు వాళ్ళకు అప్పచెప్పడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంటు ఆంధ్రుల హక్కు అని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరినాథ్‌వర్మ, విజయన్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి,పట్టన కార్యదర్శి తిరుమల, మస్తాన్, రఘుపతి, మురళి, భాస్కర్, ఇంద్రాణి, జానకి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ప్రాణం ఖరీదు 6.50 లక్షలు?

మొదటి పేజీ తరువాయి



సభ్యులు, బంధువులు మృతదేహంతో పుల్లారెడ్డి ఆసుపత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ నేత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుం బాన్ని పరామర్శించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవా లని అధికారులను కోరారు. సమాచారం అందుకున్న పులివెందుల సీఐ శ్రీరామ్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

**రాత్రికి రాత్రే మారిన కథ !**

చిన్నారి మృతి కి న్యాయం చేస్తామని అర్బన్ సీఐ శ్రీరామ్ నిరసనను విరమించేలా చేశారు. అయితే తెలవారే లోపు కథ అంతా మారిపోయింది. రాజకీయ నాయకులు రంగం లోకి దిగి ఇరు వర్గాలతో చర్చలు జరిపి వైద్యుల నుంచి బాధితులకు 6.50 లక్షలు ఇప్పించి సమస్యని సర్దుబాటు చేసుకున్నట్టు సమాచారం. చివరకు వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి ప్రాణం విలువను ఆరున్నర లక్షలకు వేల కట్టినట్టు అయింది. ఇకమీదటైనా వైద్యులు జాగ్రత్త వహించి తమ వద్ద చికిత్స ఇవ్వగల సామర్థం ఉంటేనే చేస్తే మంచిదని లేకపోతే బయటకు పంపడం మంచిదని అలా వైద్యులు వారి వ్యవహార శైలిని మార్చుకోవాలని మేధావి వర్గం కోరుతోంది.

## శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయానికి రూ .50,000 వితరణ

పీలేరు జూలై 3 ప్రభాతవార్త :

స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలో వెలసిన శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం నూతన నిర్మాణానికి పీలేరుకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ప్రభాకర్ రెడ్డి, ఇందిరమ్మ దంపతులు 50 వేల రూపాయలను వితరనగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. విరాళం మొత్తాన్ని ధర్మ కర్తలు దేవిరెడ్డి వెంకటరమణ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్రామిరెడీ, శెట్టి సుబ్రహ్మణ్యం, పోతంశెట్టి రమేష్ లకు అందచేశారు.



## నూతన భవన నిర్మాణానికి రూ.15 వేల విరాళం

వేంపల్లి జూలై 03 ప్రభాతవార్త



స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణ పనులకు సహాయంగా వేంపల్లి జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఆయన నివాసం నందు శుక్రవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు రూ.15,000ల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవాసమితి అధ్యక్షులు రాజుకు విరాళం చెక్కును అందించి, సమాజ సేవ కోసం నిర్మిస్తున్న సేవాసమితి భవన సముదాయం త్వరగా పూర్తికావాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు అందించేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పుల్లగూర అరవింద్ పాల్గొన్నారు.

## బస్సుల కొరతతో ప్రయాణికుల అవస్థలు

మైదుకూరు, జులై 03, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆర్టీసీ బస్సులను కార్యక్రమానికి తరలించడంతో బస్సుల కొరత ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది. కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు బస్సులు లేకపోవడంతో అవస్థలు పడ్డారు. అంతేకాకుండా బుధవారం కూడా సీఎం ప్రోగ్రాం కి కడప జిల్లా బస్సులు వెళ్లడంతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడ్డారు. బేస్తవారం జిల్లాలో ముఖ్యమంత్రి జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లెలో స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలను కార్యక్రమానికి తరలించేందుకు ఆర్టీసీ బస్సులను వినియోగించారు. దీంతో రెగ్యులర్ రూట్లలో బస్సుల కొరత ఏర్పడింది. దీంతో ప్రయాణికులకు ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్సుల కోసం గంటల తరబడి ప్రయాణికులు వేచి ఉన్నారు. అరకొరగా వస్తున్న బస్సులు కిటకిటలాడాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన ఆర్టీసీ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోలేదని ప్రయాణికులు వాపోయారు.

### గండిక్షేత్రంలో శ్రావణమాసం ఉత్సవాలకు

## జెర్మన్ షెడ్ ఏర్పాటుకు వినతి

వేంపల్లె : జూలై 03 ప్రభాతవార్త



గండిక్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆగస్టు 13వ తేది నుండి శ్రావణమాసం ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ విశ్వనాథ్ తెలిపారు. ఈ మేరకు టీడీపీ పులివెందుల నియోజకవర్గపు ఇంచార్జ్ బీటెక్ రవి సూచనల మేరకు శుక్రవారం ఆలయ ఆలయ కమీషనర్ విశ్వనాథ్, ఆలయ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి కలసి తిరుమల తిరుపతి దేవస్థానముల ఇంజినీరింగ్ విభాగపు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆగస్టు 13 నుండి గండిక్షేత్రంలో నిర్వహించే స్వామివారి శ్రావణమాసం ఉత్సవాలకు జర్మన్ షెడ్, 50 మంది పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ప్రాంతీయ సంయుక్త తిరుపతి అధికారి మహేశ్వర్ రెడ్డిని కలిసి గండిక్షేత్రంలోని ఆలయ అభివృద్ధిపై చర్చించారు.

## పోలింగ్ స్టేషన్ పరిశీలన



వీరపునాయినిపల్లి జులై 03 ప్రభాతవార్త :

మండలంలోని పోలింగ్ స్టేషన్ 154 తంగెడుపల్లె లో 1200 ఓట్లకంటే ఎక్కువగా ఉన్నందున మరియు సర్వరాజుపేట కాలనీ నుండి తంగెడుపల్లె పోలింగ్ స్టేషన్ 154 కు మధ్య దూరం 3 కిలో మీటర్లు ఉన్నందున, పోలింగ్ సమయంలో సమస్యలు వస్తుందల వలన కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు కాలనీవాసులు కోరడంతో పరిశీలన నిమిత్తం కమలాపురం నియోజకవర్గం ERO నీలమయయ్య రావడం జరిగింది. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారుఅదేవిధంగా పులివెందుల నుండి కడప కు వెళ్ళే హైవే రోడ్డు మరియు రాయచోటి నుండి చాగలమర్రి హైవే రోడ్డు కూడా వస్తున్నందున వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటు వేయడం ఇబ్బందిగా ఉందని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి లక్ష్మీ మ్రదేవి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తికీ 6 నెలల జైలు

వేంపల్లె జూలై 03 ప్రభాతవార్త

దొంగతనానికి పాల్పడిన కేసులో ముద్దాయి మలిరెడ్డి జయప్రకాష్ రెడ్డి(37)కీ 6 నెలల జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ పులివెందుల జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎం.చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది నవంబర్ 17న స్థానిక కల్లూరి హరికృష్ణ షాపు స్వేటర్ పగలగొట్టి ఎల్ఇడి టీవీ ని దొంగలించుకొని పోయారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో పోలిసులు ముద్దాయిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి ఎల్ఇడి టీవీ స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలించారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరుపున సమర్ధవంతంగా వాదనలు వినిపించిన జి.మధుసూదన(ఏపిపి), అలాగే వేంపల్లె సిఐ నరసింహులు, ఎస్సై తిరుపాల్ నాయక్, కోర్టు కానిస్టేబుల్ బాబా ఫకృద్దీన్ లను జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

## కడప నగర పరిశుభ్రత ముఖ్యం..

కడప కార్పొరేషన్ జూలై 3 ప్రభాతవార్త:

గృహాలు నుంచి సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని, వీధులలో దారులను శుభ్రపరుస్తున్నట్లు కడప నగరపాలక సంస్థ ప్రజా వైద్య అధికారి డాక్టర్ సొదగిరి రమేష్ తెలిపారు. శుక్రవారం కడప నగరం 29వ వార్డులో డా. ఖలీల్ భాషా సందులో పాత ఆర్ఆర్ హోటల్ సందులో క్లాంప్ ఆటో ఇంటింటికి చెత్త సేకరణను ప్రజా వైద్యాధికారి డాక్టర్ సొదగిరి రమేష్ పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కడప నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దామని చెప్పారు.



## ఎరువుల దుకాణాల తనిఖీలు.. నిబంధనలు పాటించాలని ఆదేశం

మైదుకూరు, జులై 03, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్, వైఎస్ఆర్ కడప వారి ఆదేశాలు మరియు వ్యవసాయ శాఖ కమిషనర్ సూచనల మేరకు ఖరీఫ్-2026 సీజన్‌లో ఎరువుల విక్రయ కేంద్రాలపై అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. తనిఖీ బృందం మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను జిల్లా స్థాయి తనిఖీ బృందం సభ్యులు ఉప వ్యవసాయ సంచాలకులు టి. వెంకటేశు, వ్యవసాయ అధికారి పి. పద్మావతి, మండల వ్యవసాయ అధికారి ఎస్. శివశంకర్ రెడ్డి మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి సమక్షంలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ప్రస్తుత సంవత్సరం మరియు గత సంవత్సరాల యూరియా, డీఏపీ ఎరువుల విక్రయాల వివరాలు, గత మూడు సంవత్సరాల సగటు విక్రయాలతో పోలిక, అసాధారణ విక్రయాల పెరుగుదల, యూరియా అంతర్‌జిల్లా రవాణా, అలాగే IFMS మరియు APAIMS 2.0లో నమోదైన విక్రయాల వివరాలను పరిశీలించి ధృవీకరించారు. అధికారుల సూచనలు ఎరువుల విక్రేతలు ప్రభుత్వ నిబంధనలు, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ (FCO) -1985 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి, ప్రతి ఎరువు విక్ర యాన్ని APAIMS 2.0 యాప్ ద్వారా నమోదు చేయాలి, రైతులకు బిల్లుతోనే ఎరువులను విక్రయించాలి, ఎరువులు నిల్వ చేసే ప్రతి గోడౌన్ లైసెన్స్ మరియు GST నందు పొందుపరచాలి. అధికారులు పలు హెచ్చరికలు రైతులకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు లేదా నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తనిఖీ బృందం హెచ్చరించింది. రైతులకు పలు సూచనలు రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి. ప్రతి రైతుకు అవసరమైన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నందున, అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని, అధికంగా కొని నిల్వ ఉంచుకోవద్దని అధికారులు సూచించారు.



## 1.52 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ,



మైదుకూరు, జులై 03, ప్రభాతవార్త:

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తన ప్రొద్దుటూరు క్యాంపు కార్యాలయంలో మొత్తం 134 మంది లబ్ధిదారులకు 1,52,71,289 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ (దిలీళినీ) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రజాహిత పాలనకు నిదర్శనమన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## సర్ కార్యక్రమంపై అవగాహన

జమ్మలమడుగు, జులై 3, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పురపాలక సంఘ పరిధిలోని ఓటరు ప్రజలకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితాను సంపూర్ణంగా, కచ్చితంగా తాజాగా రూపొందించేందుకు ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ సర్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని జమ్మలమడుగు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఉదయం నఉంచి ప్రజలకు అందుబాటులో ఉంటారని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జులై 4 నుంచి 14 వరకు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు జాబితాలో తమ పేరు మరియు వివరాలు పరిశీలించుకోవాలని మీ ఓటు మీ హక్కు అనే నినాదాన్ని సాకారం చేసేందుకు ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అర్హులైన ప్రతి ఓటరు పాల్గొనేలా సహకరించాలని కోరారు.

## స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్లిన నేతలు

ముద్దనూరు, జూలై 03 (ప్రభాతవార్త):



జమ్మలమడుగు మండలంలోని సునపురాళ్లపల్లె వద్ద జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం హాజరుకానున్న నేపథ్యంలో ముద్దనూరు మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పిలుపు మేరకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమానికి బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో ఉత్తమ్‌రెడ్డి, పురుషోత్తం, రామురెడ్డి, మురళి, వినోద్, వెంకటేశ్వరరెడ్డి, మండలంలోని పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మైనర్ బాలికలపై అసభ్య ప్రవర్తన కేసులో

## నిందితుడికి 3 ఏళ్ళు జైలు శిక్ష

**పోక్సో ప్రత్యేక కోర్టు తీర్పు**

**రూ.3 వేల జరిమానా విధింపు**

**కేసును సమర్థంగా దర్యాప్తు చేసిన పోలీసులను ఎస్పీ అభినందన**

పులివెందుల, జూలై 3, ప్రభాతవార్త :



పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, వారిని బెదిరించిన కేసులో నిందితుడికి పోక్సో ప్రత్యేక కోర్టు మూడేళ్ల సాధారణ జైలు శిక్ష విధించింది. ఈ మేరకు కడపలోని పోక్సో ప్రత్యేక కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. పోలీసుల వివరాల ప్రకారం పులివెందుల మండలం ఈ.కొత్తపల్లె గ్రామానికి చెందిన సైదర్ వల్లి (50), గ్రామంలో పెట్టీ షాప్ నిర్వహిస్తున్నాడు. 2023 జూన్ 20కు ముందు రోజు సాయంత్రం గ్రామంలోని పీర్ల చావిడి సమీపంలో ఆడుకుం టున్న 6, 7, 9 సంవత్సరాల వయస్సు గల ముగ్గురు మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, వారిని బెదిరించినట్లు బాలికల తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో పులివెందుల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం చార్జిషీట్ దాఖలు చేయగా, విచారణ జరిపిన పోక్సో ప్రత్యేక కోర్టు నిందితుడిపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించింది. కోర్టు నిందితుడికి పోక్సో చట్టంలోని సెక్షన్ 8 రీడ్ విత్ 7 కింద మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, ఐపీసీ సెక్షన్ 354ఏ కింద రెండేళ్ల సాధారణ జైలు శిక్ష, సంబంధిత జరిమానాలతో పాటు ఐపీసీ సెక్షన్ 506 కింద జరిమానా విధించింది. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలవు తాయని కోర్టు పేర్కొంది. మొత్తం రూ.3 వేల జరిమానాను నిందితుడు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేసిన దర్యాప్తు అధికారి ఎం. సత్యనారాయణ (ఎస్ఐ), పర్యవేక్షించిన ఇన్‌స్పెక్టర్ కె. శ్రీరామ్, కోర్టు మానిటరింగ్ సిబ్బంది ఎ. నాగేంద్ర (ఏఎస్ఐ), డి. వెంకటేశ్వర్లు, కె.పి. రాజు (హెడ్ కానిస్టేబుళ్లు), కోర్టు కానిస్టేబుల్ సి. సుబ్బయ్య, అలాగే ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మినేని వేణుగోపాల్‌ను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ అభినందించారు.

## రేపు ప్రమాణ స్వీకారం

ప్రొద్దుటూరు జులై 3 ప్రభాతవార్త

స్థానిక వసంతపేట లోని తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కడప జిల్లా తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా కార్యవర్గంతో పాటు అన్ని మండలాల కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో కులబాంధవులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కుండా నాగరాజు, గుద్దేటి సూర్యనారాయణ, కంభం పామిలేటి, బొలిశెట్టి వెంకటరామయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరయ్య, కొండయ్య, రమణ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి



పీలేరు జూలై 3 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ పీలేరు పట్టణంలోని కోర్టు ఆవరణలో జరుగుతుందని 11వ అదనపు జిల్లా జడ్జి మహేష్ అన్ని శాఖల ఉన్నత అధికారుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ షేక్ పెద్ద కాసిం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జయవుద్దీన్ షేక్ , బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు , బిఎస్ఎన్ఎల్ అధికారులు, బ్యాంకు అధికారులు మొదలైన పాల్గొన్నారు. న్యాయమూర్తి మహేష్ మాట్లాడుతూ రాబోవు జూలై 11 వ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కోరారు, రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయము, ధనము ఆదా అవుతుందని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు, దానికి అప్పీలు ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చు అని, రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో ప్రీలిటికేషన్ కేసులు అనగా కోర్ట్ లో పెండింగ్ లేని కేసులు రాజీ చేస్తారని కక్ష దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా పోలీసులు, న్యాయవాదులు లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూపాలని తెలిపారు.

## జిందాల్ చైర్మన్‌తో బీటెక్ రవి భేటీ

### స్థానిక యువతకు ఉద్యోగాలపై విజ్ఞప్తి

పులివెందుల జూలై 3, ప్రభాత వార్త :



కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపు రాళ్లపల్లె గ్రామంలో జరిగిన స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జిందాల్ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వీలైనంత త్వరగా ఉత్పత్తి కార్యకలాపాలను ప్రారంభిం చాలని కోరారు. అలాగే ప్లాంట్‌లో కల్పించే ఉద్యోగాల్లో కడప జిల్లా స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిందాల్ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రణాళిక ప్రకారం నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు వల్ల కడప జిల్లాలో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని బీటెక్ రవి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ స్టీల్ ప్లాంట్ ద్వారా స్థానిక ఉపాధి, పారిశ్రామికాభివృద్ధిపై ప్రజల్లో మరింత పెంచిందని తెలిపారు.

## పులివెందులలో నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

**జూలై 4, 5 తేదీల్లో అన్ని సచివాలయాల్లో సర్ 2026 స్పెషల్ క్యాంపులు**


**18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**ఓటరు వివరాల సవరణ, డిజిటలైజేషన్‌కు ప్రజలు సహకరించాలి**

**తహసిల్దార్ మహమ్మద్ నజీర్**

పులివెందుల, జూలై 3 ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల కోసం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమంలో భాగంగా జూలై 4, 5 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు సహాయ ఎన్నికల నమోదు అధికారి, తహసిల్దార్ అహ్మద్ నజీర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఓటరు నమోదు అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి సచివాలయంలో ఈ ప్రత్యేక శిబిరాలు ఉదయం నుంచి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. శిబిరాల్లో బీఎల్‌వోలు, బీఎల్ఏలు , అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా సిబ్బంది పాల్గొని ఓటర్లకు సేవలు అందిస్తారని తెలిపారు. ఇప్పటికే ఓటర్లకు పంపిణీ చేసిన ఏనుమరేషన్ ఫామ్ డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడం, అర్హులైన ప్రతి పౌరుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయడం, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, చిరునామా మార్చుకున్న వారు, నకిలీ నమోదులను గుర్తించి తొలగించడం ఈ ప్రత్యేక కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వెల్లడించారు. అలాగే 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్లు తమకు అందిన ఏనుమరేషన్ ఫామ్ ను పూర్తిగా నింపి, పేరు, చిరునామా తదితర వివరాలను పరిశీలించి శిబిరాల్లో సమర్పించడం ద్వారా ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితాల తయారీలో భాగస్వాములు కావాలని సహాయ ఎన్నికల నమోదు అధికారి, తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.



## హెచ్పిసిఎల్‌లో కార్మికుల సమస్యలపై ధర్నా




సిద్ధవటం జూలై 3 ప్రభాతవార్త

హెల్పర్స్, డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం హిందుస్థాన్ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ కంపెనీ వద్ద ధర్నా నిర్వహించారు సిద్ధవటం మండలం కడప చెన్నై జాతీయ రహదారి, భాకరాపేట సమీపాన శుక్రవారం హిందుస్థాన్ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ కంపెనీ ప్రాంగణంలో ఆయిల్ ట్యాంకర్ల, హెల్పర్, డ్రైవర్ల సమస్యల పట్ల డ్రైవర్ హెల్పర్ అసోసియేషన్ (ఆర్ టి యు) యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు నిమ్మకాయల రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల పట్ల డి ఎం, సమస్యలు పరిష్కారం చేయకుండా వారిపై కక్ష సాధింపు చేస్తున్నారని ఇదివరకే పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లిన సమస్యల పరిష్కారం కాలేదని డ్రైవర్లకు విశ్రాంతి గదులు, టాయిలెట్, బాత్రూం మంచినీటి సౌకర్యాలు మోలిక వసతులు లేవని ఎవరైనా డ్రైవర్ ప్రశ్నిస్తే వారిపై కక్ష సాధింపు చేయడం పట్ల డిఎం మొండి వైఖరి మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై డిఎం వివరణ కోరగా డ్రైవర్స్ హెల్పర్ సమస్యలపై పరిష్కారం చేస్తామని, డ్రైవర్ల విశ్రాంతి గదులు, టాయిలెట్, బాత్రూం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు కొరకై కృషి చేస్తామని డి, ఎం, సానుకూలంగా స్పందించి ఆయిల్ ట్యాంకర్లు యధావిధిగా వెళ్లేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ డ్రైవర్స్ అండ్ హెల్పర్ యూనియన్ కార్యదర్శి వేమ నారాయణరెడ్డి, ఆర్టీయూ నగర కార్యదర్శి మడగళం ప్రసాదు, రమణ నాయుడు, దస్తగిరి, నాగేంద్ర, మహేంద్ర, వెంకటయ్య, కమల్, రజాక్, ఇమామ్, సుబ్బయ్య, ప్రతాప్ రెడ్డి, మునిరెడ్డి, విజయ్ కుమార్, హెచ్పిసిఎల్ డ్రైవర్లు హెల్పర్లు పాల్గొన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే

బద్వేలు, జూలై 3, ప్రభాతవార్త



కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లిలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ , బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి . రితేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేసి, బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఖాతాదారునికి భీమా సహాయం పంపిణి



దువ్వూరు, జులై 03, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ఖాతా కలిగి ఉండి ఇటీవల మరణించిన ఇరిగెల వాసుదేవ రెడ్డి కుటుంబానికి 2 లక్షల రూపాయల బీమా చెక్కును అందజేసినట్లు బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు తెలిపారు. వాసుదేవ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో అతని బ్యాంకు ఖాతా గ్రామీణ బ్యాంకులో ఉందన్నారు. అతను ప్రధానమంత్రి జీవనజ్యోతి కింద 436 చెల్లించడంతో అతనికి 2 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి కింద 436 రూపాయలు, సురక్ష బీమా యోజన కింద 20 రూపాయలు చెల్లించి బీమా పొందాలన్నారు. అలాగే అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రశాంతి, శివ ప్రసాద్, రవికుమార్, గంగరాజు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమైన ఎంపీ



పులివెందుల జూలై 3 ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని తన నివాసం వద్దకు వచ్చిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలను పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి ఆప్యాయంగా కలుసుకున్నారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, స్థానిక సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని అవినాష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అభిమానులు చేతితో ఎంతో అందంగా గీసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. అభిమానుల ప్రేమాభిమా నాలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ, చిత్రాన్ని రూపొందిం చిన కళాకారుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లు అలకగానే పండుగ కాదు

వేంపల్లి:జూలై 03ప్రభాతవార్త



ఇల్లు అలకగానే పండుగ కాదు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జమ్మలమడుగు నియోజక వర్గం, జమ్మలమడుగు మండలం, సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తానే స్టీల్ ప్లాంట్ వచ్చినట్టు కాదన్నారు. గతంలో 2018 డిసెంబర్ 27వ తేదీన ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు, తర్వాత 2019 డిసెంబర్ 23న జమ్మలమడుగు మండలం, సున్నపురాళ్లపల్లె వద్ద ఏపీ హైగ్రేడ్ స్టీల్ కార్పొరేషన్ పేరిట ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మళ్లీ జగన్మోహన్ రెడ్డి 2023 ఫిబ్రవరి 15న జేఎస్డబ్ల్యూ గ్రూప్ పేరుతో మళ్లీ శంకుస్థాపన చేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. మళ్ళీ అదే చోట ముఖ్యమంత్రి చంద్రబాబు 2026 జూలై మూడున జేఎస్డబ్ల్యు పేరుతో మళ్లీ శంకుస్థాపన చేశారు. ఈ విధంగా కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ పరిస్థితి శంకుస్థాపనలకే సరిపోయింది గాని ప్రారంభోత్సవాలకు నోచుకోలేదు. కనీసం ఈసారైనా శంకుస్థాపనకే పరిమితం కాకుండా పనులు ప్రారంభించి పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేసి కడప, రాయలసీమ నిరుద్యోగులను ఆదుకోవాల్సిందిగా తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం వచ్చేవరకు పోరాటం

న్యాయవ్యవస్థ బలోపేతానికే రక్షణ చట్టం
ముసాయిదా బిల్లును తక్షణ విడుదల చేయాలని డిమాండ్
ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని న్యాయవాదుల ధర్నా



**కడప జులై 3 ప్రభాతవార్త**
న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చేవరకు పోరాటం జరుగుతూనే ఉంటుందని భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం అన్నారు. కడప సిటీ ఐఏఎల్ కమిటీ అధ్యక్షుడు వి రాజగోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నాగా అర్జున నేతృత్వంలో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం కడప కోర్టు గేటు ఎదుట ధర్నా జరిగింది. ధర్నాను ఉద్దేశించి కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐ ఏ ఎల్ చేసిన ఉద్యమ ఫలితంగా రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటికే న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలులోకి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తక్షణం ముసాయిదా బిల్లును తయారుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం అసెంబ్లీలోను, పెద్దల సభలోనూ ప్రభుత్వం ఆమోదం తెలిపిన అంతవరకు ఐఏఎల్ పోరాటం కొనసాగుతుందని సుబ్రహ్మణ్యం అన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం వలన వృత్తిపరమైన సమస్యలు ఎన్నో ఎదురవుతున్నాయని రక్షణ చట్టం వాటికి పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. కడప సిటీ ఐఏఎల్ అధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ ప్రధానమైన మూల స్తంభం అని న్యాయవాదుల రక్షణ చట్టం చేయడం వలన న్యాయవ్యవస్థ బలోపేతం అవుతుందని తద్వారా ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగుతుందని ఆయన అన్నారు. ఐఏఎల్ కడప సిటీ ప్రధాన కార్యదర్శి నాగ అర్జున మాట్లాడుతూ రక్షణ చట్టం చేయడం వలన ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉండదని ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయకుండా చట్టాన్ని తీసుకురావాల్సిన తక్షణ అవసరం ఉందని ఆమెన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ న్యాయవాదులు వెంకట కిషోర్ కుమార్, ఎన్. వెంకట శివ, ఏ.బాలసుబ్బయ్య కే.సూర్యనారాయణ రెడ్డి, బి.పాల సుధాకర్ ఎం. శ్రీనివాసులు, ఉమాదేవి, హైమావతి, రాజశేఖర్, విక్రమ్, రాజా,నంద,రాము, అంజి పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ప్రక్రియ వేగవంతంపై సూచనలు



**బద్వేలు అర్బన్, జూలై 3 (ప్రభాతవార్త):**
మున్సిపాలిటీ పరిధిలోని శివనగర్ ,ఆంజనేయ నగర్, అబ్బ రాతి వీధి సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ క్రిష్ణ శుక్రవారం భాస్కర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆవార్డులో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియ పురోగతిపై ఆయన సమీక్షించారు. ఎన్యుమరేషన్ పనులు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడవులోగా ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు.

## ఎస్ఐఆరం కార్యక్రమం వేగవంతం చేయాలి



**పీలేరు, జూలై 3 ప్రభాతవార్త**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐర్) సర్వేని వేగవంతం చేయడానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు, బీఎల్ ల్వు, బీఎల్ఏ ల సహకారం అవసరమని ఆర్డీవో నారాయణరెడ్డి అన్నారు. శుక్ర వారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో తహశీల్దార్లకు, రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గం 163లో 2.36.532 మంది ఓటర్లు ఉండగా 99.29 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫారంలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 90,909 ఓటర్లు డిజిటలైజేషన్ చేసి 38.43 శాతం సాధించినట్లు తెలిపారు. ఓటర్లను చైతన్య పరచడానికి స్థానిక సీఎల్ఆర్సీ, కోటపల్లె జెడ్పీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెల్ప్ లైన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 14 లోపు సర్వే పూర్తి చేసేందుకు అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శివకుమార్, పామిలేటి, సయ్యద్ అహ్మద్, రాజకీయ పార్టీ నాయకులు మధుసూదన్రెడ్డి, రామ్మూర్తి, టి.ఎల్. వెంకటేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

## ఎయిర్పోర్ట్ లో క్లీన్ అండ్ గ్రీన్..



**కడప కార్పొరేషన్ జూలై 3 ప్రభాతవార్త:**
సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా శుక్రవారం కడప ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కడప కార్పొరేషన్ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్రమం చుట్టుపక్కల ప్రాంతాలను క్లీన్ అండ్ గ్రీన్ గా చేసిన ట్లు తెలిపారు.

జూలై 5న కడపలో జిల్లా

## జూనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు

**2007 జనవరి 1 తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హులు**
**హాకీ జిల్లా కార్యదర్శి ఎం. శేఖర్ సూచన**

**పులివెందుల, జూలై 3,ప్రభాత వార్త :**
హాకీ కడప జిల్లా ఆధ్వర్యంలో జిల్లా పురుషుల జూనియర్ హాకీ జట్టు ఎంపికలు ఈ నెల 5వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు కడపలోని డా. వైఎస్సార్ క్రీడా పాఠశాల (స్పోర్ట్స్ స్కూల్)లో నిర్వహించనున్నట్లు హాకీ కడప జిల్లా కార్యదర్శి ఎం. శేఖర్ తెలిపారు.ఈ ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 01.01.2007 తర్వాత జన్మించి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎంపికలకు హాజరయ్యే వారు తప్పని సరిగా ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం (డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్), పదో తరగతి మార్కుల మెమో వెంట తీసుకురావాలని సూచించారు.ఎంపికైన క్రీడాకారులతో ఏర్పాటు చేసే జిల్లా జట్టు ఈ నెలలో జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ హాకీ టోర్నమెంట్లో కడప జిల్లాకు ప్రాతినిధ్యం వహించ నుందని తెలిపారు. అర్హత కలిగిన హాకీ క్రీడాకారులు నిర్ణీత సమయానికి అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8688446515 నంబర్‌ను సంప్రదించాలని హాకీ కడప జిల్లా కార్యదర్శి ఎం. శేఖర్ తెలిపారు.

# నేడు, రేపు సర్ ప్రక్రియపై ప్రత్యేక డ్రైవ్ : సబ్‌కలెక్టర్

**మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :**
సర్ ప్రక్రియపై శని, ఆదివారాలు రెండు రోజులు పాటు మదనపల్లె నియోజకవర్గం లో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి తెలిపారు. శుక్రవారం సర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజులు పాటు జరిగే ప్రత్యేక డ్రైవ్‌లో ఎన్యుమరేషన్ ఫారాలు నింపడం, పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తుల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒకరుకు అవకాశం కల్పించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సర్ ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, బూత్‌స్థాయి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన పత్రాలతో ఎన్యుమరేషన్ ఫారాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా వైకాపా నాయకులు విఎస్.రెడ్డి, జింకా చలపతులు సర్ ప్రక్రియ గడువు పొడిగించాలని సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. బీఎల్ఓలు అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా ఓటరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సర్ ప్రక్రియను నిర్వహించాలని కోరారు.



## మంత్రి లోకేష్‌ను కలిసిన మండల టిడిపి అధ్యక్షుడు

**సుండుపల్లి, జూలై 03, ప్రభాతవార్త:**
మంత్రి లోకేష్‌ను కలిసి సుండుపల్లె సమస్యలను వివరించినట్లు టిడిపి మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొని ఉన్న రహదారుల సమస్యలు, తాగునీటి సమస్యలు ,విద్యుత్ సరఫరా మరియు వ్యవసాయ అవసరాలు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకె ళ్లినట్లు ఆయన తెలిపారు.మంత్రి లోకేష్ సమస్యలను శ్రద్ధగా విని వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మండల అధ్యక్షులు తెలిపాడు.

## సీఎంని కలిసిన బీటెక్ రవి, మారెడ్డి జోగిరెడ్డి

**పులివెందుల, జూలై 3, ప్రభాత వార్త :**
జమ్మలమడుగు మండలం సున్నాపు రాళ్లపల్లెలో శుక్రవారం నిర్వహించిన స్టీల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబును పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లు మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భం గా బీటెక్ రవి మాట్లాడుతూ, కడప జిల్లాలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు పారిశ్రామిక రంగానికి కొత్త దిశను చూపుతుందన్నారు.

## టిబి రహిత సమాజం కోసం ఛాతీ ఎక్స్‌రే లు


చాతి ఎక్సరే తీసుకున్న దృశ్యం

**పీలేరు, జులై 3 ప్రభాతవార్త:**
ఛాతిలో క్షయ ఉధృతిని కనుగొనే "హెచ్ హెచ్ ఎక్స్ రే " ని అందరూ సద్వినియోగం చేసుకుని టిబి రహిత ముందు తరానికి చేయూత నివ్వాలని పీలేరు టిబి నియంత్రణ విభాగ పర్యవేక్షకులు మోహన్, పవన్ కుమార్ ప్రజలను అభ్యర్థించారు. 100 దినాలు కార్యక్రమంలో భాగంగా నేడు పీలేరు పట్టణంలో ని సాయిరాం వీధి లో 108 మందికి టిబి వ్యాధి నిర్ధారణకై ఎక్సరేలు తీయడం జరిగిందని తెలియజేశారు. క్షయ వ్యాధి నిరక్ష్యం చేస్తే ప్రాణాంతకమని, ఒక్కోసారి ఎలాంటి ప్రమాదం హెచ్చరికలు లేకుండా వచ్చే ప్రమాదముందని, కావున మనందరి ఆరోగ్య భద్రతకై 18 సంవత్సరాలు వయస్సు దాటిన అందరు "హెచ్ హెచ్ ఎక్సరే" తీసుకోవాలని,ఇది మన గ్రామంలోనే మనకోసం ప్రభుత్వం కల్పించిన ఓ.. ప్రతిష్టాత్మక మొబైల్ ఎక్స్ రే విధానమని, వ్యాధి నిర్ధారణ, నియంత్రణకై సత్వర చికిత్స ముఖ్యమని పర్యవేక్షణధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీలేరు టిబి యూనిట్ పర్యవేక్షకులు మోహన్, పవన్, పిహెచ్ యన్ కుసుమ, ఏ యన్ యం భార్గవి, లక్ష్మీ,సిహెచ్ఓలు, చంద్రకళ, నాగముత్యం, సౌజన్య, ఎక్సరే టెక్నీషియన్ రిహానా,ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా అమ్మకాలపై తనిఖీ



**దువ్వూరు, జూలై 03, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దువ్వులోని మన గ్రోమోర్ సెంటర్ నందు 2020 జూన్ మాసంలో జరిగిన యూరియా అమ్మకాలపై వ్యవసాయ శాఖకు సంబంధించిన డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్ అలాగే వ్యవసాయ అధికారి పద్మావతీలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా గత 3 సంవత్సరాల అమ్మకాలతో పోలిస్తే ఈ ఏడాది జూన్ మాసంలో యూరియా అమ్మకం అధికంగా జరిగిందని దీనిపై విచారణ జరిపారు. ఈ తనిఖీలలో భాగంగా విచారణ జరిపిన తర్వాత గత 3 సంవత్సరాలు జూన్ మాసంలో జరిగిన యూరియా అమ్మకాలతో పోలిస్తే ఈ జూన్ మాసంలో 92 బస్తాల యూరియా అధికంగా అమ్మకాలు జరిగాయని అందుకు ఎలా జరిగిందని విచారించారు. అందరూ గాను మండలంలో పసుపు, మినుము, మొక్కజొన్న పంటలు అధికంగా సాగు చేశారని రైతుకు సాగుకు అవసరమైన యూరియా రైతులు తీసుకువెళ్లారని ప్రభుత్వం నిర్ణయించిన ఏపీ యాప్ ద్వారా పంపిణీ చేస్తున్నామని మన గ్రోమోర్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఏపి, యూరియాలను యాప్ ద్వారానే విక్రయించాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాత ప్రాకారోత్సవం



**వేంపల్లె: జూలై 03 ప్రభాతవార్త**
భక్తి శ్రద్ధలతో వాసవి మాత ప్రాకారోత్సవాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. శుక్రవారం అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృత అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అలాగే వాసవి మాతను పీఠంపై కొలువు తీర్చి భూజాలపై పెట్టుకుని మంగళ వాయిద్యాల నడుమ ప్రాకారోత్సవం చేశారు. మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్ర నామావలి, వాసవి అష్టోత్తారాలు పఠించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యతిరేకమాసోత్సవం ప్రజలుకు, విద్యార్థులుకు అవగాహన

**పీలేరు జూలై 3 ప్రభాతవార్త:**
పీలేరు మండలం కోళ్లపారం కాలనీ, డాక్టర్ బి.యర్ అంబేద్కర్ గురుకులంలో డెంగ్యూ వ్యతిరేకమాసోత్సవంలో భాగంగా శుక్రవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో కోళ్ల పారం కాలనీలో గ్రామస్తులుకు డెంగ్యూ జ్వరాలు ఏ దోమలు కుడితే వస్తాయి, అవి ఎక్కడ ఎలా ఉత్పత్తి అవుతాయి వాటి దశలు ఎమిటీ, ఏ సమయంలో కుడుతాయి, మలేరియా టైపాయిడ్ కలరా చికెన్ గున్యా లాంటిజ్వరాలు,దోమలు గురించి అవగాహన కల్పించి లార్వ దశనీటిలో ఎలా ఉంటాయిడెమో ద్వారా చూపించారు. ఎక్కువ రోజులు నిల్వ వున్న నీటిని వాడరాదని నీటిని తొట్లు డ్రమ్ములు నుండి కింద పడేశారు. అనంతరం డాక్టర్ బి.యర్ అంబేద్కర్ గురుకులంలోని సుమారు 480మంది విద్యార్థులుకు ఉపాధ్యాయునిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాతూ డెంగ్యూ, సీజనల్ జ్వరాలు పట్ల, దోమలు వాటి దశలు,దోమకాటువల్ల ఏయే దోమ వల్ల ఏయే జ్వరాలు వస్తాయి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన ర్యాలీ,నిర్వహించారు. విద్యార్థులు చేత మన ఆరోగ్యం మనచేతిలో మన పంతం దోమలు అంతంలాంటి నినాదాలు, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కోఆర్డినేటర్ అదికారిని పద్మజ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాతూ విద్యార్థులు యొక్క ఆరోగ్యం గురించి విద్య సౌకర్యాలు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్ర కళ, ఉపాధ్యాయనిలు, స్టాఫ్ నర్స్ ప్రమీల, ఆరోగ్య కార్యకర్తలు శివ ప్రసాద్, మనోహర్, వెంకటరమణ, చిన్న రెడ్డప్ప, వెంకట రత్నం, అయేషా, ఆశ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.


డెంగ్యూ వ్యాధి పై అవగాహన కార్యక్రమం

# కడప జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు పూర్తి

**80 మంది క్రీడాకారుల మధ్య ప్రతిభా పరీక్షలు... జూలై 11, 12న పులివెందులలో అంతర్‌జిల్లా టోర్నమెంట్**


పోటా పోటీగా ఆడుతున్న క్రీడాకారులు


జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

**పులివెందుల, జూలై 3, ప్రభాతవార్త :**
పులివెందులలోని వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో శుక్రవారం నిర్వహించిన కడప జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ బాలబాలికల జట్ల ఎంపికలు విజయవంతంగా ముగిశాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 మంది క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపికైన క్రీడాకారులు జూలై 11, 12 తేదీల్లో పులివెందులలోని వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించనున్న అంతర్‌జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ టోర్నమెంట్ లో కడప జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా షూటింగ్ బాల్ సంఘం అధ్యక్షుడు చల్ల రాజగోపాల్ యాదవ్, కార్యదర్శి అనిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపిక కమిటీ సభ్యులుగా పీఈటీలు ప్రభాకర్, ఫ్రాన్సిస్, విక్టర్, ప్రసాద్, రామిరెడ్డి వ్యవహ రించారు. అలాగే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇన్‌చార్జి దాస్, మమత, కమల, అపర్ణ పాల్గొని ఎంపికలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమ నిర్వహణలో శౌరి కుమార్, మునిరాజు తదితరులు కీలక పాత్ర పోషించారు. ఎంపికైన క్రీడాకారులకు నిర్వాహకులు అభినందనలు తెలియజేస్తూ, అంతర్ జిల్లా పోటీల్లో కడప జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### కార్యకర్తల అభీష్టం మేరకే

## బద్వేలు టిడిపి ఇన్చార్జి పదవి

**బద్వేల్‌లో టీడీపీ సమావేశం ఉద్రిక్తం..**

**కార్యకర్తలకు ఇన్‌చార్జి మంత్రి సవిత హెచ్చరిక**



**బద్వేలు, జూలై 3, ప్రభాతవార్త:**
బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న రాఘవేంద్ర గ్రాండ్‌లో శుక్రవారం టీడీపీ నియోజకవర్గ మండల, బూత్ స్థాయి, క్లస్టర్ నాయకులతో నిర్వహించిన సమావేశం ఉద్రిక్తంగా మారింది. సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత హాజరయ్యారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నియామకంపై టీడీపీ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వర్గం ఒకవైపు, డీసీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వర్గం మరోవైపు "జై రితీష్", "జై సూర్యనారాయణ రెడ్డి" అంటూ నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, "తెలుగు తమ్ముళ్లు అంటే క్రమశిక్షణకు మారుపేరు. నియోజకవర్గ ఇన్‌చార్జి విషయంలో ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మండల, బూత్ స్థాయి నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది" అని తెలిపారు. అదే సమయంలో కార్యకర్తలు నినాదాలు కొనసాగించడంతో మంత్రి సవిత తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "మీరు ఇలాగే గోల చేస్తే నేను కూడా రాయలసీమ బిడ్డనే. క్రమశిక్షణ పాటించాలి" అంటూ కార్యకర్తలను హెచ్చరించారు. చివరగా, కార్యకర్తల అభిప్రాయాలు, మండలాల వారీగా వచ్చే సూచనల ఆధారంగానే అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి, అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన డిఆర్వో



**కడప, జూలై 3 ప్రభాతవార్త:**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు శుక్రవారం కడప నగర పరిధిలోని కొండాయపల్లె స్వర్ణ వార్డు సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల ఓటరు వివరాల నమోదు, మ్యాపింగ్, ఎన్ రోల్మెంట్ ఫారాల ఫిల్లింగ్, డిజిటలైజెషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని బిఎల్ఓ లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, కేఎంసి అధనపు కమిషనర్ రాకేష్ చంద్రం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోండి

**వైద్యాధికారి సి మురళీమోహన్**

**సిద్ధవటం జులై 3 ప్రభాతవార్త**
సిద్ధవటం మండలం పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సిద్ధవటం దిగువ పేట గ్రామం నందు వైద్యాధికారి సి మురళీమోహన్ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ డెంగ్యూ మాసోత్సవాలు జూలై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ వర్షాకాలంలో దోమల అభివృద్ధి ఎక్కువగా ఉంటుంది కనుక ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పకుండా పాటించాలని ఇలా చేయడం వల్ల దోమల అభివృద్ధి చాలావరకు అరికట్టవచ్చునుని చెప్పడం జరిగినది ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో మీ ఇండ్ల చుట్టూ పరిసరాల చుట్టూ నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ శారీరక శుభ్రత వ్యక్తిగత శుభ్రత తప్పక పాటించాలని ఇలా చేయడం వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని చెప్పడం జరిగింది డెంగ్యూ జ్వరము ఆడ అనాఫిలిస్ దోమలు కుట్టడం వల్ల వస్తుందని ఈ దోమలు మంచినీటిలో మాత్రమే అభివృద్ధి చెందుతాయని ఈ దోమలు మనిషిని పగటిపూట మాత్రమే కుడతాయని అందువల్ల ప్రతి ఒక్కరూ రాత్రిపూట పడుకునేటప్పుడు దోమతెరలు వాడాలని శరీరానికి నిండైన దుస్తులు ధరించడం రాత్రిపూట వేపాకు పొగ మస్కిటో కాయిల్స్ లాంటివి వాడాలని ఇలా చేయడం వల్ల ఈ దోమల ద్వారా వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చునని అక్కడి గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ సూపర్వైజర్స్ మోలాలి శారదా దేవి హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య లోకేశ్వరి ఆశా కార్యకర్తలు విజయభారతి పద్మావతి 104 సిబ్బంది రెడ్డి శేఖర్ రామకృష్ణ పాల్గొనడం జరిగినది



# ఈడిగ పాలెంలో ఘనంగా సంకష్టహార చతుర్థి వేడుకలు

**రాజంపేట, జూలై 2 ప్రభాతవా**
రాజంపేట పట్టణం ఈడిగ పాలెం లో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సంకష్టహార చతుర్థి పూజ ను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు విరివిగా శ్రీ మహాగణపతి అభిషేకంలో ను, సంకటహార చతుర్థి పూజల్లో పాల్గొన్నారు. సంకట చతుర్థి పూజలో పాల్గొనడం వల్ల శ్రీ మహాగణపతి కృపా కటాక్షాలకు భక్తులు అందుకుంటారని పురాణాలు తెలియజేస్తున్నట్టు ఆలయ వ్యవస్థాపకులు మలిశెట్టి చంద్రమోళి తెలిపారు. ప్రతి నెల ఆలయంలో జరిగే సంకష్టహార చతుర్థి వ్రతములో పాల్గొనేందుకు ఎలాంటి రుసుము చెల్లించన వసరం లేదన్నారు. భక్తులు వివిధ రకాల పత్రాలు, పూలు, టెంకాయలు, పాలు, పెరుగు, తేనె, చక్కెర, నెయ్యి, పండ్లు తదితర పూజా సామాగ్రితో పాటు స్వామివారికి అన్న ప్రసాదము, కుడుములుతో పూజలో పాల్గొన్నారు. సంకష్టహార చతుర్థి వ్రతములో పాల్గొనడం వల్ల సకల శుభములు కలుగుతాయని ఇతిహాసాలు తెలియజేస్తున్నందున ఈ పూజల్లో శ్రీ మహా గణపతికి పంచామృతాభిషేకం తో పాటు ద్వార పూజ, పీఠ పూజ, ఆధార శక్తి పూజ, అష్టాదళ పూజ, దుర్వాయుగ్మ పూజ, వైశాక మాస సంకటహార చతుర్థి వ్రత పూజా కథ ను భక్తులకు వినిపించారు.

